నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

సోమవారం 23 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 23, 2023
SURYAPET
పేజీలు PAGES : 12









సూర్యాపేట సద్దుల చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ఆయన సతీమణి సునీత, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్



సూర్యాపేట సద్దుల చెరువుల వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు

పల్లెపల్లెనా పూల పులకింత

# సద్దుల సంబురం

## జిల్లా వ్యాప్తంగా ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

### ఉత్సాహంగా ఆడిపాడిన ఆడబిడ్డలు

మధ్య పేజీల్లో..

సద్దుల బతుకమ్మ పండుగను ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకొన్నారు. తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మకు పూజలు చేశారు. గ్రామ కూడళ్లు, ఆలయాల వద్ద బతుకమ్మల చుట్టూ మహిళలు, యువతులు సంతోషంగా ఆడిపాడారు. ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ.. ఏమేమి కాయొప్పునే గౌరమ్మ అంటూ పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ హోరెత్తించారు. అనంతరం చెరువులు, కుంటల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు వాయినాలు ఇచ్చి పుచ్చుకుని వెంట తెచ్చుకున్న సద్దులను ఆరగించారు. సూర్యాపేటలో మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఆయన సతీమణి సునీత, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. పలుచోట్ల మహిళా ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా భాగస్వామ్యమయ్యారు.



సూర్యాపేటలో బతుకమ్మతో యువతుల సెల్ఫీ



మంత్రి కేటీఆర్ సమక్షంలో ఒక్కటైన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, శశిధర్‌రెడ్డి, లక్ష్మీ నారాయణ, చిత్రంలో ఎన్నికల ఇన్‌చార్జి రవీందర్‌రావు

# కోదాడలో గులాబీ గుబాళింపు

## విజయమే లక్ష్యంగా నేతల సమన్వయం

7లో..

- మంత్రి కేటీఆర్ సమక్షంలో వీడిన అసమ్మతి రాగం
- బొల్లం మల్లయ్య గెలుపునకు నాయకులు కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, వనపర్తి లక్ష్మీనారాయణ సంపూర్ణ సహకారం
- ఇప్పటికే మంత్రి జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

త్వరలో జరుగనున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీఆర్ఎస్ అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించింది. పార్టీలో బేధాభిప్రాయాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నది. కోదాడ నియోజకవర్గంలో అసమ్మతి లేకుండా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ స్థానిక నాయకులతో మాట్లాడి సమన్వయం చేస్తున్నారు. ఆదివారం కోదాడ బీఆర్ఎస్ మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ భర్త, సూర్యాపేట జిల్లా పెరిక సంఘం నాయకుడు వనపర్తి లక్ష్మీనారాయణ హైదరాబాద్‌లో మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డిని కలిశారు. పార్టీ కోసం పని చేసే వారికి ప్రాధాన్యం ఇస్తామని, రాజకీయంగా అవకాశాలు కల్పిస్తామని మంత్రులు చెప్పడంతో సమస్య సద్దుమణిగింది. బొల్లం మల్లయ్య గెలుపునకు సమష్టిగా కృషి చేస్తామని శశిధర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా తెలిపారు.

– సూర్యాపేట, అక్టోబర్ 22 (నమస్తే తెలంగాణ)



# విజయీభవ

## నేడు విజయ దశమి వేడుకలు

- శమీ పూజల్లో పాల్గొననున్న ప్రజలు
- సొంతూళ్లకు పయనమైన పట్టణవాసులు
- పల్లెల్లో పండుగ శోభ
- జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జగదీశ్‌రెడ్డి

7, IVలో..